శనివారం 17 ఆగస్టు 2024

ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/




విలేకరులు కావలెను

RNI NO T/TG/2024/1093

Cell: 7013794396

అతితక్కువ కాలంలో 65వేలకు పైగా రీడర్ల మనసు దోచుకున్న ఇయ్యాల్టి న్యూస్ లోకల్ 2 గ్లోబల్ ... ఈ పేపర్ డైలీ పత్రికలో పని చేయుటకు తెలంగాణ వ్యాప్తంగా విలేకరులు కావలెను. కనీస విద్యార్హత కలిగి జర్నలిజంపై ఆసక్తి, తెలుగులో టైప్ చేయగలవారై ఉండాలి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలతో పాటు అన్ని మండలాల వారిగా విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత.. ఆసక్తి ఉన్న వారు వెంటనే సంప్రదించండి.

OFFICE ADDRESS
RRR MEDIA, PATELNGAR, AMBARPET, HYD-500013
email id.ramannews9@gmail.com





గుడ్ న్యూస్ .. మళ్లీ ఫోన్ , గూగుల్ పేలలో కరెంట్ బిల్లులు చెల్లించొచ్చు 2లో



ఎల్ఆర్ఎస్‌పై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం 3లో



బస్సు ఆగివున్నా... తిక్కలక్క ఎలా ఎక్కిందంటే.... చూస్తే బిత్తరపోవాల్సిందే..? 3లో



బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు.. ప్రధాని మోదీకి మహమ్మద్ యూనస్ ఫోన్.. 3లో

# గవర్నర్‌గా కేసీఆర్

## బీజేపీలో బీఆర్ఎస్ విలీనం
## కవితకు బెయిల్
## రేవంత్ హాట్ కామెంట్స్



**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, ఆగస్టు 16:** రాబోయే రోజుల్లో తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు జరుగుతాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న రేవంత్ రెడ్డి శుక్రవారం మీడియాతో చిట్ చాట్ తో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. కచ్చితంగా బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అవుతుందని చెప్పారు. అనంతరం జరిగే పరిణామాలను వివరించారు. బీజేపీలో బీఆర్ఎస్ విలీనం తర్వాత కేసీఆర్‌ను గవర్నర్‌గా పంపిస్తారని రేవంత్ చెప్పుకొచ్చారు. లిక్కర్ స్కామ్ కేసులో జైలులో ఉన్న కవిత అప్పుడు బెయిల్ వస్తుందని తెలిపారు. కేటీఆర్‌కు కేంద్రమంత్రి పదవి వస్తుందని, తెలంగాణలో హరీష్‌రావు ప్రతిపక్ష నేతగా ఉంటారని అన్నారు. ఉన్న నలుగురు రాజ్యసభల ఎంపీలు కూడా బీజేపీలో చేరిపోతారని అన్నారు. అనంతరం కవితకు బెయిల్ వస్తుందని ఆమెను కూడా రాజ్యసభకు పంపిస్తారని చెప్పుకొచ్చారు.

**తప్పుడు ప్రచారం చేయొద్దని కేటీఆర్ సూచన**

బీఆర్ఎస్, బీజేపీ విలీనం వార్తలు ఎప్పటి నుంచో వస్తున్నాయి. ఈ మధ్య కాలంలో సోషల్ మీడియాలో దీనిపై తెగ చర్చించుకుంటున్నారు. అందుకే పది రోజుల క్రితం ఇలాంటి వాటిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టి వార్నింగ్ ఇచ్చారు. మొదటి నుంచి తెలంగాణ కోసం, ప్రజల కోసం కొట్లాడిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ మాత్రమే నని అన్నారు. భవిష్యత్‌లో కూడా బీఆర్ఎస్ అలానే కొట్లాడు తుందన్నారు. ఇందులో ఎలాంటి సందేహం లేదని చెప్పుకొచ్చారు. దీనిపై తప్పుడు ప్రచారాలు చేస్తే మాత్రం సీరియస్ యాక్షన్ తీసుకుంటాని హెచ్చరించారు.

**ముఖ్యమంత్రి నోటి వెంట విలీనం మాట**

కేటీఆర్ ఇచ్చిన క్లారిటీతో విలీనం చర్చకు ఫుల్‌స్టాఫ్ పడింది. అయితే ఇప్పుడు మరోసారి రేవంత్ రెడ్డి బిగ్ స్టేట్మెంట్ ఇవ్వడంతో మరోసారి చర్చకు తెరలేచింది. ఇంత వరకు చిన్నాచితకా నేతలో ఇతర వ్యక్తులో కామెంట్స్ చేస్తూ వచ్చారు. అయితే ఇప్పుడు ఏకంగా సీఎం స్థాయి వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయడంతో మళ్లీ చర్చ మొదలైంది. దీనిపై బీఆర్ఎస్ నుంచి ఎలాంటి రియాక్షన్ వస్తుందో చూడాలి

### ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి ఫుల్ బిజీ..



**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, ఆగస్టు 16:** సీఎం రేవంత్ రెడ్డి ఫుల్ బిజీ షెడ్యూల్ లో ఉన్నారు. శుక్రవారం ఢిల్లీలో ఫాక్స్‌కాన్-యాపిల్ మ్యానుఫ్యాక్చరర్స్ కంపెనీ ప్రతినిధులతో సీఎం రేవంత్‌రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సమావేశమయ్యారు. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటన పెట్టుబడులే లక్ష్యంగా సాగిన సంగతి తెలిసిందే. సీఎం రేవంత్ రెడ్డి సొంత దేశంలో వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కాంగ్రెస్ కీలక నేత అభిషేక్ మను సింఘ్వీ భేటీ అయ్యారు. తెలంగాణ నుంచి సింఘ్వీని రాజ్యసభ ఉప ఎన్నికకు కాంగ్రెస్ అభ్యర్థిగా ఎంపిక చేసిన తర్వాత మొదటిసారి ఇరువురు శుక్రవారం సమావేశం అయ్యారు. సెప్టెంబర్ 3వ తేదీన ఉప ఎన్నిక జరుగనుంది. ఈ నేపథ్యంలో ఆగష్టు 21వ తేదీన నామినేషన్ వేయనున్నట్లు సమాచారం. ఈ భేటీలో నామినేషన్ మొదలుకొని దేశ, రాష్ట్ర రాజకీయాలపై లోతుగా చర్చించినట్లు సోషల్ మీడియా (ఎక్స్) వేదికగా అభిషేక్ మను సింఘ్వీ పేర్కొన్నారు.



# ఇస్రో మరో ఘనత

- నిప్పులు చిమ్ముతూ నింగిలోకి దూసుకెళ్లిన ఎస్ఎస్ఎల్వీ డీ3
- ఎస్ఎస్ఎల్వీ డీ3 ద్వారా ఈవోఎస్-08 శాటిలైట్ ను పంపిన ఇస్రో
- విపత్తుల సమయంలో కీలక సమాచారాన్ని పంపనున్న ఉపగ్రహం
- ఏడాది పాటు పని చేయనున్న శాటిలైట్

**ఇయ్యాల్టి న్యూస్, ఇస్రో, ఆగస్టు 16:** వరుస విజయాలతో దూసుకెళుతున్న భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ మరో ఘనతను సాధించింది. శ్రీహరికోటలోని షార్ అంతరిక్ష ప్రయోగ కేంద్రం నుంచి శుక్రవారం తెల్లవారు జామున ఎస్ఎస్ఎల్వీ డీ3ని విజయవంతంగా నింగిలోకి పంపింది. ఈ రాకెట్ ద్వారా 175 కిలోల ఈవోఎస్-08 ఉపగ్రహాన్ని నిర్ణీత కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. విపత్తుల సమయంలో ఈ ఉపగ్రహం కీలక సమాచారాన్ని పంపిస్తుంది. ప్రకృతి విపత్తులతో పాటు అగ్ని పర్వతాలను కూడా ఈ శాటిలైట్ పర్యవేక్షిస్తుంది. మొత్తం 17 నిమిషాల పాటు రాకెట్ ప్రయోగం కొనసాగింది. ఈవోఎస్ శాటిలైట్ ను యూఆర్ రావు శాటిలైట్ సెంటర్ లో అభివృద్ధి చేశారు. ఈ ఉపగ్రహంలో ఉండే ఎలక్ట్రో ఆప్టికల్ ఇన్ఫ్రారెడ్ పేలోడ్ మిడ్ వేవ్, లాంగ్ వేవ్ ఇన్ఫ్రారెడ్ లో చిత్రాలను తీస్తుంది. ఈ శాటిలైట్ పంపించే సమాచారం విపత్తు నిర్వహణలో ఎంతో ఉపయోగపడుతుందని ఇస్రో శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ ఉపగ్రహం ఏడాది పాటు పని చేస్తుంది.

## ఓయూకు హాల్‌టికెట్‌తో వచ్చిన మంత్రి సీతక్క



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 16:** ప్రజా పాలనలో భాగమై నిత్యం ఏదో ఒక కార్యక్రమాల్లో బిజీగా ఉండే మంత్రి సీతక్క నిత్య విద్యార్థిగా నిలుస్తున్నారు. సారం లేని భూమి, చదువు లేని జీవితం ఒక్కటే అని బలంగా నమ్మే సీతక్క 'అధ్యయనం పోరాటం' అనే సూత్రాన్ని అనుసరిస్తున్నారు. అధికార బాధ్యతలు నిర్వర్తిస్తూనే చదువుకు ప్రాధాన్యతనిస్తున్నారు. ప్రజా సేవలోనే ఉంటూ ఎల్ఎల్‌బీ, రాజనీతి శాస్త్రంలో పీహెచ్‌డీ పూర్తి చేసిన సీతక్క తాజాగా ఉస్మానియా యూనివర్సిటీలో శుక్రవారం నుంచి ప్రారంభమవుతున్నఎల్ఎల్ఎం రెండో సంవత్సర పరీక్షలకు హాజరయ్యారు. మంత్రి స్థానంలో పరీక్ష రాయడానికి వచ్చిన సీతక్కను చూసి విద్యార్థులు ఆశ్చర్యపోయారు. అందరి విద్యార్థులతో సమానంగా ఒక విద్యార్థినిగా సీతక్క పరీక్ష రాశారు. తన అధికార నివాసమైన ప్రజాభవన్‌లోనే ఎల్ఎల్ఎం పరీక్షకు సిద్ధమయ్యారు.

**ఆదివాసీ పల్లెల నుంచి పీహెచ్‌డీ వరకు**

అడవి నుంచి అధికారం వరకు ఆదివాసీ పల్లెల నుంచి పీహెచ్‌డీ వరకు ఆమె ప్రస్తానంలో ఎన్నో మలుపులు, మరెన్నో కష్టాలు. ప్రజల కోసం ప్రజల పక్షాన అడవి బాట పట్టిన ఒకప్పటి సీతక్క ఇప్పుడు ఆ అడవి బిడ్డల ఆశలకు, వారి అభివృద్ధికి వారధి. ఆమెది చిన్నపటి నుంచి తమ ఉద్యమ ప్రభావిత ప్రాంతం. ఛత్తీస్‌గఢ్ నుంచి తెలంగాణకు వచ్చిన గుత్తికోయలు ఎదుర్కొంటున్న సమస్యలపై పీహెచ్‌డీ చేశారు.

## అటల్ జీ ఆరవ వర్ధంతి....
## నివాళులర్పించిన ప్రధాని మోదీ



ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, ఆగస్టు 16: మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయిని 2018 ఆగస్టు 16న దేశం కోల్పోయింది. శుక్రవారం అటల్ జీ ఆరవ వర్ధంతి. ఈ సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలోని సాద్వ్ అటల్ వద్ద మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయికి ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్మ, ఉపరాష్ట్రపతి జగదీప్ ధంఖర్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా నివాళులర్పించారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయిని స్మరించుకుంటూ ప్రధాని మోదీ సోషల్ మీడియా హ్యాండిల్‌లో రాశారు.. తన జీవితమంతా దేశసేవకే అంకితం చేశారు. భారతదేశం గురించి అతని కలను నెరవేర్చడానికి మేము నిరంతరం పని చేస్తూనే ఉంటాము. దీనితో పాటు నివాళి కార్యక్రమానికి సంబంధించిన కొన్ని చిత్రాలను కూడా ప్రధాని పోస్ట్ చేశారు.

## యథాలాపంగా చేసిన కామెంటే
## మహిళలను కించపరిచే ఉద్దేశం లేదు: కేటీఆర్



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 16:** పంద్రాగస్టు నాడు పార్టీ నేతల సమావేశంలో చేసిన కామెంట్స్‌కు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెనక్కి తీసుకున్నారు. యథాలాపంగా చేసిన కామెంట్స్‌కు విచారం వ్యక్తం చేస్తున్నట్టు ఎక్స్‌లో పోస్టు చేశారు. మహిళలను కించపరిచే ఉద్దేశం తనకు లేదని అన్నారు. కేటీఆర్ ఏమన్నారంటే" నిన్న పార్టీ సమావేశంలో యథాలాపంగా చేసిన వ్యాఖ్యల వల్ల మా మహిళా సోదరీమణులకు మనస్తాపం కలిగితే, నేను విచారం వ్యక్తం చేస్తున్నాను.. నా అక్కచెల్లమ్మలను కించపరిచే ఉద్దేశం ఎప్పుడూ లేదు." అని ఎక్స్ వేదికగా విచారం వ్యక్తం చేశారు.

**బస్సుల్లో డ్యాన్సలంటూ కామెంట్స్**

ఉచితంగా బస్సుల్లో వెళ్తున్న కొందరు కూరగాయలు అమ్మడం, బ్రష్ చేయడం, వెల్లుల్లి ఒలుస్తూ, కుట్లు వేస్తూ కనిపించడంపై కేటీఆర్ స్పందించారు. కుట్లు, అల్లికలే కాదు. అవసరమైతే డ్యాన్సులు కూడా చేసుకోండని అన్నారు. తాము తప్పు అని అనడం లేదని.. బస్సులు పెంచండని, అవసరమైతే ఒక్కొక్కరికి ఒక్కో బస్సు కేటాయించండంటూ చేసిన కామెంట్స్ వివాదాస్పదం అయ్యాయి.

**ఫైర్ అయిన సీతక్క**

కేటీఆర్ వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరంగా ఉన్నాయన్న సీతక్క... వెంటనే బేషరతుగా తెలంగాణ మహిళా లోకానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఆడవాళ్లను అవమానించేలా డ్యాన్సులు చేసుకోండని కామెంట్ చేయడం ఆయన బుర్రలో ఉన్న బురదకు నిదర్శమంటూ విమర్శించారు. గత పదేళ్ల బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు హైదరాబాద్‌లో క్లబ్‌లు, పబ్‌లు, బ్రేక్ డాన్సులు ఎంకరేజ్ చేసిన చరిత్ర కేటీఆర్‌ది ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలని, సాధికారత సాధించాలనే లక్ష్యంతో వారి కోసం ప్రత్యేకంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామంటూ చెప్పుకొచ్చారు. అందులో భాగంగానే పేద మహిళలకు రవాణా భారాన్ని తగ్గించడానికి ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు.

## దమ్ముంటే రాజీనామా చెయ్ హరీశ్‌రావుకు వ్యతిరేకంగా పోస్టర్లు




**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 16:** మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు వెంటనే రాజీనామా చేయాలంటూ బేగంపేట, రూసూల్ పుర బస్టాప్, ప్రకాశ్ నగర్ మెట్రో స్టేషన్లలో పోస్టర్లు వెలిసిన ఘటన కలకలం రేపింది. మైనంపల్లి అభిమానుల పేరుతో బస్టాప్?ల వద్ద పోస్టర్లు వెలిశాయి. ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగానే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రుణమాఫీని చేసి మాట నిలబెట్టుకున్నందని, దమ్ముంటే హరీశ్ రావు తన మాటకు కట్టుబడి రాజీనామా చేయాలని సవాల్ చేస్తూ పోస్టర్లలో రాశారు.

## టీజీపీఎస్సీ సంచలన నిర్ణయం
## గ్రూప్ 1 పరీక్ష సమయంలో మార్పులు



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 16: గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల నిర్వహణకు టీజీపీఎస్సీ సర్వం సిద్ధం చేస్తుంది. వివిధ ప్రభుత్వ శాఖలోని 563 గ్రూప్-1 పోస్టుల భర్తీకి జూన్ 9న ప్రిలిమినరీ పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే. జులై మొదటి వారంలో 1:50 నిష్పత్తి ప్రకారం 32 వేల మంది అభ్యర్థులను మెయిన్స్ కు ఎంపిక చేసింది. ఈ నేపథ్యంలో టీజీపీఎస్సీ మరో కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల సమయంలో మార్పులు చేసినట్లు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. ఇది వరకు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30వరకు అని వెబ్ నోట్ ఇచ్చామని, దాన్ని తాజాగా మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5గంటలకు మార్చినట్లు వెల్లడించింది. అక్టోబరు 21 నుంచి అక్టోబర్ 27 వరకు హైదరాబాద్ నగరంలో పరీక్షలు నిర్వహిస్తామని పేర్కొంది.

## అంతా శ్రావణమాసం రెండో శుక్రవారం శోభ
## అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 16:** రాష్ట్రంలోని పలు దేవాలయాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. శ్రావణ మాసం రెండవ శుక్రవారం నిర్వహించే వరలక్ష్మీ వ్రతాలను భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దీంతో పలు ఆలయాలు భక్తుల రద్దీతో కిక్కిరిసి పోయాయి. హైదరాబాద్ అష్టలక్ష్మి ఆలయంలో తెల్లారుజామున 5గంటలకే అమ్మవారి పూజ ప్రారంభించారు. ఉదయం సువర్ణ వస్త్ర అలంకరణ పూర్తయింది. అమ్మవారికి సువర్ణ పుష్పార్చన నిర్వహించారు. ఉదయం 6గంటలకు వరలక్ష్మీ వ్రతంను ఆచరించారు. అష్టలక్ష్మీ ఆలయంలో మరో మూడు రోజులు పాటు పవిత్రోత్సవాలు జరగనున్నాయి. సాయంకాలం నుండి ఉదయం వరకు ఉత్సవాలు కొనసాగనున్నాయి. మూడు రోజులపాటు అంకురార్పణ, హోమాలు.. పవిత్రారాధన, సాయంత్రం సహస్ర దీపాలంకరణ కొనసాగుతుంది. 11గంటలకు గోపూజ నిర్వహించారు. జూబ్లీహిల్స్ పెద్దమ్మతల్లి ఆలయంలో తెల్లవారు జామున 5గంటలకే అమ్మవారి పూజ పాౖరంభమైంది. శ్రావణమాసం రెండో శుక్రవారం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేకమైన పూజలు, అభిషేకాలు నిర్వహించారు. రెండో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం ఎంతో ప్రత్యేకం. దీంతో తెల్లవారు జాము నుంచే అమ్మవారి దర్శనంకోసం పెద్దెత్తున భక్తులు తరలివచ్చారు. భారీగా తరలివచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు.

## ఏపీ సీఎం చంద్రబాబుతో టాటా గ్రూప్ చైర్మన్ భేటీ.. పెట్టుబడులపై కీలక నిర్ణయం..



ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, ఆగస్టు 16:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో శుక్రవారం టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్ సమావేశం అయ్యారు.. పారిశ్రామిక అభివృద్ధికి సూచనలు, సలహాలు ఇచ్చేందుకు, ప్రణాళికలు అందించేందుకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతోంది రాష్ట్ర ప్రభుత్వం.. దేశంలో పేరున్న పారిశ్రామిక వేత్తలు, ఆయా రంగాల నిపుణులతో టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు కానుంది.. సీఎం చంద్రబాబు చైర్మన్‌గా, టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్ కో-చైర్మన్‌గా టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయనున్నారు.. పారిశ్రామికాభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై ఈ టాస్క్ ఫోర్స్ పనిచేయనుంది.. ఇక, అమరావతిలో సీఐఐ భాగస్వామ్యంతో స్టేట్ ఆఫ్ సెంటర్ ఫర్ గ్లోబల్ లీడర్ షిప్ సంస్థ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు.. ఈ సంస్థ ఏర్పాటులో భాగస్వామికానుంది టాటా గ్రూప్. రాష్ట్రంలో పెట్టుబడుల అంశంపై టాటా గ్రూప్ చైర్మన్‌తో చర్చలు జరిపారు.

### బీఆర్ఎస్ సీనియర్ నేత

## లవంగు ఆంజనేయులుకు ఉత్తమ సేవా పురస్కారం



**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 16:** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర వంజరి సంక్షేమ సంఘం ప్రకటించిన ఉత్తమ సేవా పురస్కారాల్లో అంబర్ పేట న్యూపటేల్ నగర్ కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నేత, అంబర్ పేట వంజరి సంఘం అధ్యక్షుడు లవంగు ఆంజనేయులకు ఉత్తమ సేవా పురస్కారం లభించింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా గురువారం తార్నాకలోని రాష్ట్ర వంజరి సంఘం భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడిగా అటు పార్టీకి, ఇటు కుల సంఘం సంక్షేమం కోసం ఉత్తమ సేవలు అందించినందుకు గాను లవంగు ఆంజనేయులను వంజరి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాలేరు నరేందర్ , ప్రధాన కార్యదర్శి, కందారి వెంకటేశం, కోశాధికారి కాలేరు అమరేందర్, కాలేరు రామోజీ, బానుక అంజనేయులు తదితరులు కలిసి ఘనంగా సన్మానించి ఉత్తమ సేవా పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంబర్ పేట వంజరి సంఘం ప్రతినిధులు డి .గంగరాజు, వారే బాలకృష్ణ, వంజరి నాగరాజు, వంజరి భూమాన్న ,ఎదుగని అశోక్ , కరిపే చంద్ర శేఖర్, ఏంకే రాజు, వారే నాగరాజు, జొన్నక్ మోహన్ రాజు,సటికే రాజు, పోత్నక్ నాగరాజు, కిషోర్ కుమార్, దరుకు నరేష్, డొరే నాగరాజు, లవంగు గణేష్, గోపాల్ శ్రీనివాస్, వేణు, మహేష్, శ్రీహరి, లక్ష్మణ్, సాయి, సంతోష్, సంజీవ్, ద్వారక్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# అంబర్‌పేటలో కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

## మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ నేత శంభుల ఉష్రశ్రీకాంత్ డిమాండ్







**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 16:** తెలంగాణ మహిళలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ సీరియస్ అయింది. మహిళల ఉచిత బస్ ప్రయాణంపై మాజీ మంత్రి కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని అధికార పార్టీ నేతలు తీవ్రంగా ఖండిస్తున్నారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ వ్యాఖ్యలకు నిరసన కార్యక్రమాలు చేపట్టాలని టీపీసీసీ పిలుపు మేరకు శుక్రవారం అంబర్ పేట శ్రీరమణ చౌరస్తాలో ఖైరతాబాద్ మహిళా అధ్యక్షురాలు శంభుల ఉష్రశ్రీ శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా శంభుల ఉష్రశ్రీ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మహిళలకు ఉచిత బస్ ప్రయాణం పట్ల అనుచితంగా మాట్లాడారని అన్నారు. మహిళలను కించపరుస్తూ బస్ లలో బ్రేక్ డాన్సులు, రికార్డింగ్ డాన్స్ లు చేయండి అంటూ అత్యంత అవహేళన చేసినట్లు ఆమె తెలిపారు. వెంటనే కేటీఆర్ పై చర్యలు తీసుకోవాలని ఆయన మహిళ లోకానికి క్షమాపణ చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శాంతమ్మ కవితతో పాటు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు

**మహబూబ్ నగర్ దేవరకద్రలో....**



మహబూబ్ నగర్ దేవరకద్రలో....

**ఇయ్యాల్టి న్యూస్, చిన్న చింతకుంట,( ప్రతినిధి కురుమూర్తి) ఆగస్టు 16:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ మహిళలపై అనుచిత వ్యాఖ్యల కు నిరసనగా టీపీసీసీ పిలుపు మేరకు శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు చిన్న చింత కుంట మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసి వెంటనే మహిళలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీలుగా ప్రమాణం చేసిన

## ప్రొఫెసర్ కోదండరాం, అమీర్ అలీఖాన్



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 16:ప్రొఫెసర్ కోదండరాం, ప్రముఖ జర్నలిస్టు అమీర్ అలీఖాన్ ఎమ్మెల్సీలు ప్రమాణ స్వీకారం చేశారు. శాసనమండలిలోని తన చాంబర్‌లో శుక్రవారం కౌన్సిల్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఇరువురితో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఎమ్మెల్సీ మహేశ్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన ఎమ్మెల్సీలకు మంత్రులు అభినంతనలు తెలియజేశారు. అసెంబ్లీ కార్యదర్శి వారికి రూల్ బుక్ అందజేశారు. అనంతరం ప్రొఫెసర్ కొదండరాం మీడియాతో మాట్లాడుతూ.. ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రికి, గవర్నర్, మండలి చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. తాను ఎమ్మెల్సీగా కావడంతో ఉద్యమకారులు సంతోషంగా ఉన్నారని చెప్పారు. ఎమ్మెల్సీ కావడం అదనపు బాధ్యత మాత్రమేనని భావిస్తున్నాని తెలిపారు. ఉద్యమకారులు, అమరవీరుల ఆంక్షల మేరకు పనిచేస్తానని వెల్లడించారు. అనేకమంది బలిదానాలు చేయడం వల్లే తాము ఈ స్థానంలో ఉన్నామన్నారు.

### ఎల్ఆర్ఎస్‌పై

## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం




ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 16:లేఔట్ రిజిస్ట్రేషన్ స్కీమ్ (ఎల్ఆర్ ఎస్)పై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 2020 ఆగస్ట్ 26 కంటే ముందు రిజిస్టర్ చేసిన లేఔట్లకే ఎల్ఆర్ఎస్ వర్తిస్తుందని నియమనిబంధనలు జారీ చేసింది. ఈ మేరకు 2020లో జారీ చేసిన జీవో 131, జీవో 135 ప్రకారం రాష్ట్రంలో అక్రమ లేఔట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం నియమ నిబంధనలు రూపొందించింది. 2020 అక్టోబర్ 15వ తేదీలోగా స్వీకరించిన దరఖాస్తులనూ పరిగణనలోకి తీసుకుంటామని వెల్లడించింది. ఈ మేరకు పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి స్పష్టం చేశారు. 2020లో నియమ నిబంధనలు విడుదలైనప్పటికీ... ఈ ఏడాది జనవరిలో దరఖాస్తుల పరిశీలన ప్రారంభమైందని పేర్కొన్నారు. ఇప్పటి వరకు దాదాపు 4.28 లక్షలకు పైగా దరఖాస్తులను ప్రాసెస్ చేసినట్లు తెలిపారు. ఎల్ఆర్ఎస్‌కు 60,213 దరఖాస్తులు ఆమోదం పొందగా, రూ. 96.60 కోట్లు వసూలైనట్లు చెప్పారు. 75 శాతం దరఖాస్తులకు సంబంధించిన పూర్తి వివరాలు ఇవ్వలేదన్నారు. అన్ని డాక్యుమెంట్లు ఇవ్వని దరఖాస్తుదారులకు ఇప్పటికే ఈ విషయం తెలియజేశామన్నారు. వాటిని అప్ లోడ్ చేయలేకపోయామని, అందుకే సకాలంలో ప్రాసెస్ కాలేదన్నారు. పూర్తి డాక్యుమెంట్లను సమర్పించేందుకు వారికి గడువు ఇచ్చినట్లు చెప్పారు. సేల్ డీడ్, మార్కెట్ వ్యాల్యూ సర్టిఫికెట్, లేఔట్ కాపీలను అప్ లోడ్ చేయవచ్చునన్నారు. మొబైల్ నెంబర్, చిరునామా, ఇతర వివరాలతో పాటు ఓటీపీని ఉపయోగించి సవరించుకోవాలని సూచించారు. హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

### గుడ్ న్యూస్ ..

## మళ్లీ ఫోన్ , గూగుల్ పేలలో కరెంట్ బిల్లులు చెల్లించొచ్చు




ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 16:రెండు రాష్ట్రాల ప్రజలకు గుడ్ న్యూస్.. కరెంట్ బిల్లుల చెల్లింపు విషయంలో టీజీఎస్పీడీసీఎల్, ఏపీసీపీడీసీఎల్ కీలక నిర్ణయం తీసుకుంది. ఫోన్ పే ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చని ప్రకటించారు. ఇటీవల, ఫోన్‌పే, గూగుల్ పే వంటి డిజిటల్ చెల్లింపులకు డిస్కమ్‌లు గుడ్‌బై చెప్పాయి. కానీ నెల రోజుల్లోనే సీన్ మొత్తం రివర్స్.. కరెంట్ బిల్లుల చెల్లింపులు భారీగా తగ్గిపోవడంతో అధికారులు అవాక్కయ్యారు. దీంతో ఫోన్ పే చెల్లింపులను పునరుద్ధరించినట్లు ఉన్నతాధికారులు ప్రకటించారు. రాష్ట్రాల విద్యుత్ పంపిణీ సంస్థలకు చెందిన టీజీఎస్పీడీసీఎల్, ఏపీసీపీడీసీఎల్ యాప్, వెబ్‌సైట్‌తోపాటు ఫోన్‌పే ద్వారా ప్రస్తుత చెల్లింపులు చేయవచ్చని అధికారులు తెలిపారు. గతంలో వినియోగదారులు ప్రతినెలా విద్యుత్ కార్యాలయాలకు వెళ్లి గంటల తరబడి క్యూలో నిలబడి బిల్లులు చెల్లించేవారు. ఆ తర్వాత డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించారు. వినియోగదారులు ఫోన్ పే, గూగుల్ పే ద్వారా కూడా చెల్లించవచ్చు. అంతా సజావుగా సాగుతున్న తరుణంలో.. ఆర్బీఐ మార్గదర్శకాల ప్రకారం ఫోన్ పే, గూగుల్ పే చెల్లింపులు కుదరదని నెల రోజుల క్రితమే డిస్కమ్ లు నిర్ణయం తీసుకున్నాయి.

### బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకుని

## పదవులు పంచుకున్న చరిత్ర ఆ పార్టీల సొంతం: బండి సంజయ్



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 16: బీజేపీలో బీఆర్ఎస్ విలీనమవుతుందని, అందులో భాగంగానే కవితకు బెయిల్ రాబోతుందంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానన్ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. కవితకు బెయిల్ ఇవ్వాలా? వద్దా? అనేది న్యాయ స్థానం పరిధిలోని అంశం. కవిత బెయిల్ కు, బీజేపీకి ఏం సంబంధం? అని ఆయన వ్యాఖ్యానించారు. ఆప్ పార్టీని విలీనం చేసుకుంటేనే ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు బెయిల్ వచ్చిందా? ముఖ్యమంత్రి పదవిలో కొనసాగుతూ రాజకీయ లబ్ది కోసం గౌరవ న్యాయస్థానంపై బురద చల్లి కోర్టుల ప్రతిష్టను తగ్గించడం దుర్మార్గం. బీజేపీని బదనాం చేసేందుకు కాంగ్రెస్ నేతలు దిగజారి మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు. అంతేకాకుండా..' బీఆర్ఎస్ పార్టీది ముగిసిన అధ్యాయం. ప్రజలు ఛీత్కరించిన ఆ పార్టీతో పొత్తు పెట్టుకోవాల్సిన ఖర్మ బీజేపీకి లేదు. బీఆర్ఎస్ ను విలీనం చేసుకోవాలని కాంగ్రెస్ తహతహలాడుతోంది. పథకం ప్రకారమే ఆ పార్టీ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ లో చేర్చుకుంటున్నారు. అతి త్వరలోనే కాంగ్రెస్ లో బీఆర్ఎస్ విలీనమవడం తథ్యం. కేసీఆర్ ను ఏఐసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, కేటీఆర్ ను పీసీసీ చీఫ్, హరీష్ రావుకు మంత్రి, కవితకు రాజ్యసభ పదవులు ఖాయం. అంత ఉబలాటముంటే రాజ్యసభ ఎన్నికలొస్తున్నందున కవితను కాంగ్రెస్ పక్షాన రాజ్యసభకు పంపినా ఆశ్చర్యపోనక్కర్లేదు.

### ఈ వీకెండ్‌లో వరుస సెలవులు..

## తెలుగు రాష్ట్రాల మధ్య 8 ప్రత్యేక రైళ్లు



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 16:ఈ వారాంతంలో వరుస సెలవుల నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని తెలుగు రాష్ట్రాల మధ్య ఎనిమిది ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు శుక్రవారం ప్రకటించింది. నర్సాపుర్-సికింద్రాబాద్, కాకినాడ పట్టణం-సికింద్రాబాద్, కాచిగూడ-తిరుపతి మధ్య మొత్తం ఎనిమిది రైళ్లను ఏర్పాటు చేసింది. నర్సాపురం-సికింద్రాబాద్ (07175) రైలు ఆగస్టు 18న (ఆదివారం) నర్సాపుర్‌లో బయల్దేరి మరుసటి రోజు ఉదయాన్నే 5 గంటలకు సికింద్రాబాద్ చేరుకోనుంది. అలాగే సికింద్రాబాద్-నర్సాపుర్ (07176) రైలు ఆగస్టు 19న (సోమవారం) సాయంత్రం 6.20 గంటలకు సికింద్రాబాద్‌లో బయల్దేరి మరుసటి రోజు ఉదయం 5 గంటలకు నర్సాపుర్ చేరుకోనుంది. కాకినాడ టౌన్-సికింద్రాబాద్ (07177) రైలు ఆగస్టు 17, 19 తేదీల్లో రాత్రి 9 గంటలకు కాకినాడలో బయల్దేరి ఆ మరుసటి రోజు ఉదయం 9.05 గంటలకు కాకినాడ పట్టణానికి చేరుకుంటుంది.

### ప్రేమలోనే కాదు..

## మరణంలోనూ తోడుగా గంట వ్యవధిలో దంపతుల మృతి



ఇయ్యాల్టి న్యూస్, భద్రాద్రి, ఆగస్టు 16:భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తీవ్ర విషాద ఘటన చోటు చేసుకుంది. వృద్ధ దంపతులు నిమిషాల వ్యవధిలో మృతి చెందటం ఆ కుటుంబాన్ని కలచి వేసింది. మణుగూరులో నివాసముండే కొమ్ము సోమయ్య తన వ్యవసాయ పొలంలో పనులు నిర్వహిస్తుండగా అకస్మాత్తుగా గుండెపోటుకు గురయ్యాడు. దీంతో పొలంలోనే కుప్పకూలిపోయి ప్రాణాలు విడిచాడు. మధ్యాహ్నం దాటిన భర్త ఇంటికి రాకపోవడంతో భార్య కొమ్ము శంకరమ్మ, అతని కోసం ఎదురుచూస్తున్న క్రమంలో ఇంటికి సోమయ్య మృతదేహం చేరుకోవడంతో కన్నీరు మున్నీరుగా విలపించింది. భర్త సోమయ్య మృతి చెందడంతో తట్టుకోలేని శంకరమ్మ నిమిషాల వ్యవధిలోనే గుండెపోటుకు గురై కుప్పకూలిపోయింది. వెంటనే బంధువులు ఆమెను హాస్పిటల్‌కు తరలించినా, అప్పటికే ఆమె మృతి చెందిందని డాక్టర్ తెలిపారు. దుఃఖంలో ఉన్న ఆ కుటుంబం మరింత కుంగిపోయింది. వీరికి ముగ్గురు కుమారులు అంతా వేరే ప్రాంతాల్లో నివాసం ఉంటున్నారు. మణుగురు లో అంటూ వ్యవసాయ పనులు చూసుకునే దంపతులు ఇద్దరూ ఇలా గంట వ్యవధిలోనే చనిపోవడంతో అందరిని కలచివేసింది. ఒకరి తరువాత ఒకరు వృద్ధ దంపతులు మృతిచెందడంతో ఆ కుటుంబం తీవ్ర దుఃఖ సాగరంలో మునిగిపోయింది. ఎంతో అన్యోన్యంగా ఉండే సోమయ్య - శంకరమ్మ దంపతుల మృతితో వారు నివాసముండే బాలాజీ నగర్ లో విషాదఛాయలు అలుముకున్నాయి, వృద్ధ దంపతుల మృతదేహాలను చూసి బంధువులు, స్థానికులు కన్నీటి పర్యంతం అయ్యారు.

నేషనల్, ఇంటర్నేషనల్ , క్రైం, వైరల్ న్యూస్

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

శనివారం 17 ఆగస్టు 2024



# దూసుకుపోయిన స్టాక్ మార్కెట్లు... రూ. 7 లక్షల కోట్లు పెరిగిన ఇన్వెస్టర్ల సంపద

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 16:దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, ఐటీ స్టాకుల్లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు దూసుకుపోయాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ ఏకంగా 1,331 పాయింట్లు ఎగబాకి 80,437కి చేరుకుంది. నిఫ్టీ 397 పాయింట్లు పుంజుకుని 24,541 వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో సెన్సెక్స్ దాదాపు 1,400 పాయింట్ల మేర లాభపడింది. శుక్రవారం మదుపరుల సంపద రూ. 7 లక్షల కోట్ల మేర పెరిగింది. బీఎస్ఈలో టెక్ మహీంద్రా (4.02%), టాటా మోటార్స్ (3.47%), మహీంద్రా అండ్ మహీంద్రా (3.45%), టీసీఎస్ (2.91%), హెచ్సీఎల్ టెక్నాలజీస్ (2.65%) టాప్ గెయినర్స్ గా నిలిచాయి.



## పదేండ్ల తర్వాత జమ్మూ కాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు

# షెడ్యూల్ విడుదల చేసిన ఈసీ



ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, ఆగస్టు 16: హర్యానా, జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. అన్నింటి కన్నా ముఖ్యంగా జమ్మూ కాశ్మీర్ ఎన్నికలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఈ రాష్ట్రంలోని 90 అసెంబ్లీ స్థానాలకు మూడు విడుతల్లో అంటే సెప్టెంబర్ 18, 25, అక్టోబర్ 01 తేదీల్లో పోలింగ్ జరగనుంది. మిగతా రాష్ట్రాలతో కలిసి జమ్మూ కాశ్మీర్ ఎన్నికల ఫలితాలు కూడా అక్టోబర్ 04న విడుదల కానున్నాయి. ఆర్టికల్ 370 రద్దు తర్వాత, అవిభక్త జమ్మూ కాశ్మీర్‌ని విభజించి రెండు కేంద్రపాలిత ప్రాంతాలు చేసిన తర్వాత తొలిసారిగా ఎన్నికలు జరగబోతున్నాయి. మొత్తం 87.07 లక్షల మంది తమ ఓటు హక్కుని వినియోగించుకోనున్నారు. ఎన్నికల కోసం 11 వేల పోలింగ్ కేంద్రాలను ఈసీ ఏర్పాటు చేసింది. 3.71 లక్షల మంది యువత తొలిసారిగా ఓటు హక్కుని వినియోగించుకోనున్నారు.

## పంద్రాగస్టు నాడు రసగుల్లాలు అందలేదని....

# ఉపాధ్యాయులను ఉరికించి కొట్టిన విద్యార్థులు

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 16:బీహార్‌లోని బక్సర్‌లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు స్వీట్లు అందకపోవడంతో ఉపాధ్యాయులను కొట్టారు. మిఠాయిలు అందకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ మార్గమధ్యంలో ఉపాధ్యాయులను బ్లాక్ చేశారు. ఇంటికి వెళు ్తండగా ఉపాధ్యాయులను వెంబడించి కొట్టారు. విద్యార్థుల ఆందోళనపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించారు. ఉపాధ్యాయులను విద్యార్థులు కొట్టిన ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటన మురార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చోటుచేసుకుంది. స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమం అనంతరం పాఠశాలలో రసగుల్లాలు పంపిణీ చేశారు. విద్యార్థుల రద్దీ ఎక్కువ కావడంతో రసగుల్లాల పంపిణీని నిలిపివేశారు. దీంతో ఆగ్రహించిన విద్యార్థులు



ఇంటికి తిరిగి వస్తుండగా ఉపాధ్యాయులపై దాడికి పాల్పడ్డారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకునేలోపే విద్యార్థులంతా పరారయ్యారు. జిల్లాలోని మురార్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమం ముగిసిన అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. రసగుల్లాలకు మిఠాయిలు పంపిణీ చేయాలని ఆదేశించారు. పాఠశాల లోపల ఉన్న విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులు మిఠాయిలు పంచారు. ఇంతలో విద్యార్థులు కూడా పాఠశాల వెలుపల గుమిగూడి రసగుల్లాలు డిమాండ్ చేయడం ప్రారంభించారు. ఇంతలో బయట నిలబడిన విద్యార్థులకు స్వీట్లు ఇచ్చేందుకు ఉపాధ్యాయులు నిరాకరించారు. మిఠాయిలు అందకపోవడంతో విద్యార్థులు వీరంగం సృష్టించారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య వాగ్వాదం జరిగింది. పాఠశాల విద్యార్థులకు స్వీట్లు వచ్చినట్లు పాఠశాల ఉపాధ్యాయుడు తెలిపారు. బయటి విద్యార్థులు పాఠశాల వెలుపల నుండి మిఠాయిలు డిమాండ్ చేశారు, వారు ఇవ్వడానికి నిరాకరించారు. ఉపాధ్యాయులతో విద్యార్థులు దురుసుగా ప్రవర్తించారు. టీచర్ ఇంటికి వెళ్తుండగా దారిలో చుట్టుముట్టి కొట్టారు. ఘటనపై పోలీసులకు సమాచారం అందించారు. పోలీస్ స్టేషన్ ఇన్ చార్జి ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులను పోలీస్ స్టేషన్ కు పిలిపించి విషయం తెలుసుకున్నారు.

# బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు..

## ప్రధాని మోదీకి మహమ్మద్ యూనస్ ఫోన్



ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, ఆగస్టు 16: బంగ్లాదేశ్‌లో హిందువులపై, హిందూ ఆలయాలపై జరుగుతున్న దాడులు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ క్రమంలోనే మైనారిటీలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా ఆ దేశంలోనే కాకుండా భారత్‌లో కూడా నిరసనలు, ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే నోబెల్ అవార్డు గ్రహీత మహమ్మద్ యూనస్ నేతృత్వంలో ఏర్పడిన మధ్యంతర ప్రభుత్వం.. బంగ్లాదేశ్‌లో ఉన్న మైనారిటీలకు రక్షణ కల్పిస్తామని చెబుతూ వస్తోంది. అయితే తాజాగా ప్రధాని నరేంద్ర మోదీ.. బంగ్లాదేశ్ మధ్యంతర ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తున్న మహమ్మద్ యూనస్ మధ్య ఫోన్ సంభాషణ కొనసాగింది. మహమ్మద్ యూనస్ తనకు ఫోన్ చేసినట్లు మోదీ వెల్లడించారు. వీరిద్దరి సంభాషణకు సంబంధించిన విషయాన్ని మోదీ.. ట్వీట్ చేశారు. బంగ్లాదేశ్‌లో ఉన్న హిందువులకు, మైనారిటీలకు రక్షణ కల్పిస్తామని ప్రధాని నరేంద్ర మోదీకి మహమ్మద్ యూనస్ హామీ ఇచ్చారు. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వానికి నేతృత్వం వహిస్తున్న మహమ్మద్ యూనస్ తనకు ఫోన్ చేసి హామీ ఇచ్చారని తాజాగా ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. మహమ్మద్ యూనస్ నుంచి టెలిఫోన్ కాల్ వచ్చిందని.. ప్రస్తుతం జరుగుతున్న పరిస్థితులపై తమ అభిప్రాయాలను మార్పిడి చేసుకున్నట్లు పేర్కొన్నారు. ప్రజాస్వామ్య, స్థిరమైన, శాంతియుత, ప్రగతిశీల బంగ్లాదేశ్‌కు భారత్.. పూర్తిగా మద్దతు ఇస్తుందని ఈ సందర్భంగా మోదీ భరోసా ఇచ్చారు. బంగ్లాదేశ్‌లోని హిందువులు, మైనారిటీలందరికీ రక్షణ, భద్రతకు మహమ్మద్ యూనస్ హామీ ఇచ్చారని ప్రధాని మోదీ వెల్లడించారు.

# బస్సు ఆగివున్నా...తిక్కలక్క ఎలా ఎక్కిందంటే....చూస్తే బిత్తరపోవాల్సిందే..?

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 16:ఇటీవల మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాలు వచ్చిన తర్వాత.. బస్సుల్లో రకరకాల సీన్స్ మనం చూస్తూ ఉన్నాం. సీటు కోసం మహిళల మధ్య గొడవలు, కండెక్టర్స్, డ్రైవర్స్‌పై దాడికి దిగడం.. బస్సు ఆపనందుకు.. విధ్వంసానికి పాల్పడటం వంటి ఘటనలు ఇటీవలి కాలంలో రిపోర్ట్ అయ్యాయి. ఇక ఫుట్‌బోర్డ్ ప్రయాణిస్తూ.. రన్నింగ్ బస్సు దిగేందుకు యత్నిస్తూ కూడా చాలామంది ప్రమాదాలకు గురయ్యారు. కానీ ఇప్పుడు మీరు చూడబోయే ఇన్సిడెంట్ మాత్రం చాలా రేర్. ఓ మహిళ విండో సీటు గుండా సెకన్ల వ్యవధిలో బస్సు ఎక్కింది. ఇందుకోసం ఎక్కువ ప్రయాస కూడా పడలేదు. బస్సులో చాలా మంది ప్రయాణికులు కూర్చొని ఉన్నారు. ఒక వ్యక్తి.. బస్సు లోపల చివర్న నిలబడి ఉండటం మీరు చూడవచ్చు. అతను కిటికీలో నుండి చూస్తూ ఒక మహిళను బస్సు ఎక్కించటానికి ప్రయత్నిస్తున్నాడు. బస్సు ఎక్కేందుకు ఆ మహిళ తన చెప్పులు తీసి లోపల ఉన్న వ్యక్తికి ఇచ్చింది. ఆ తర్వాత ఆ మహిళ.. ఆ వ్యక్తి చేతిని పట్టుకుని కిటికీ



గుండా బస్సులోకి ఎక్కింది. బస్సులో సీటు కోసం ఆ మహిళ బస్సు ఎక్కిన విధానాన్ని ఎవరో వీడియో తీయడంతో.. అది కాస్తా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ప్రఫుల్ చౌరే అనే అకౌంట్ నుంచి ఈ వీడియోను %శ%లో షేర్ చేశారు. ఈ వార్త రాసే వరకు వేల మంది వీడియోను చూసి రకరకాల కామెంట్ చేస్తూ తమ అభిప్రాయాన్ని తెలియజేస్తున్నారు.

# కోల్ కతా ట్రైనీ డాక్టర్ హత్య కేసులో సీబీఐ దర్యాప్తు ముమ్మరం




ఇయ్యాల్టి న్యూస్, వెస్ట్ బెంగాల్, ఆగస్టు 16: కోల్‌కతాలో ట్రైనీ డాక్టర్‌పై హత్య, అత్యాచారం కేసులో సీబీఐ దర్యాప్తు ప్రారంభించింది. కేసు విచారణలో జాప్యం జరగడంతో విచారణను సీబీఐకి అప్పగించింది. ఈ కేసును దర్యాప్తు చేస్తున్నప్పుడు, సీబీఐ ఆర్ జి కర్ మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపాల్‌ను తన పరిధిలోనే ఉంచుకుంది. దర్యాప్తు సంస్థ మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్‌ను కేసు విషయమై విచారించనుంది. కోల్‌కతా పోలీసుల విచారణలో సందీప్ ఘోష్ ప్రస్తావన కూడా వచ్చింది. మహిళా ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం, హత్య ఘటనపై యావత్ దేశం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ ఘటన పై దేశవ్యాప్తంగా ఆగ్రహం వెల్లువెత్తింది. ఢిల్లీ నుంచి బెంగాల్ వరకు నిరసనలు జరుగుతున్నాయి. కేసును ఎలాగైనా ఛేదించేందుకు సిబిఐ యాక్షన్ మోడ్‌లో ఉంది. ఈ కేసులో ఇప్పటి వరకు 19 మందిని అరెస్టు చేశారు. ఈ క్రూరత్వం జరిగినప్పుడు సందీప్ ఘోష్ ఆర్‌జి కర్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా ఉన్నారు. నిరసనల తరువాత అతడు వేరే మెడికల్ కాలేజీకి బదిలీ అయ్యారు.

## థాయ్‌లాండ్ నూతన ప్రధానిగా

## పేటోంగ్టార్న్ ఎన్నిక..

# రెండో మహిళా ప్రధానిగా రికార్డు



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 16:మాజీ ప్రధానమంత్రి తక్సిన్ షినవత్ర కుమార్తె పేటోంగ్టార్న్ థాయ్‌లాండ్ నూతన ప్రధానిగా ఎన్నికయ్యారు. నైతిక ఉల్లంఘనలకు పాల్పడిన 62 ఏండ్ల ప్రధాని స్రెట్టా థావిసిన్ పదవి నుంచి దిగిపోవడంతో.. 37 ఏళ్ల పేటోంగ్టార్న్ అభ్యర్థిత్వానికి పాలక ఫ్యూ థాయి పార్టీ నేతలు, సంకీర్ణ భాగస్వాములు గురువారం మద్దతు ప్రకటించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం పార్లమెంట్‌లో ఓటింగ్ ద్వారా ఆమె అభ్యర్థిత్వం ఖరారైంది. దీంతో థాయ్‌కి రెండో మహిళా ప్రధానిగా ఆమె బాధ్యతలు చేపట్టనున్నారు. అదేవిధంగా షినవత్ర కుటుంబం నుంచి మూడో ప్రధానిగా, దేశంలో అతిపిన్న ప్రధానిగా కూడా పేటోంగ్టార్న్ రికార్డు సృష్టించారు. మొదట ఆమె తండ్రి తక్సిన్, ఆ తర్వాత ఆమె బాబాయి యింగ్లక్ షినవత్ర ప్రధాని బాధ్యతలు నిర్వర్తించారు. వారి తర్వాత ఆ కుటుంబం నుంచి తక్సిన్ కుమార్తె థాయ్‌లాండ్ ప్రధానిగా ఎన్నికయ్యారు.

## ట్రైనీ డాక్టర్ హత్యకు నిరసనగా ..

# నేడు దేశవ్యాప్తంగా వైద్య సేవలు బంద్




ఇయ్యాల్టి న్యూస్, వెస్ట్ బెంగాల్, ఆగస్టు 16: కోల్‌కతాలోని ఆర్‌జి కర్ ఆసుపత్రిలో 31 ఏళ్ల జూనియర్ డాక్టర్ అత్యాచారం, హత్యపై దేశవ్యాప్తంగా నిరసనలు కొనసాగుతున్నాయి. జూనియర్ డాక్టర్ హత్యకేసులో నిందితులను శిక్షించాలని ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు జరుగుతున్న సంగతి తెలిసిందే. గత ఏడు రోజులుగా ఆరోగ్య సేవలు స్తంభించగా, తోటి విద్యార్థికి న్యాయం చేయాలంటూ జూనియర్ డాక్టర్లు ఆందోళన కొనసాగిస్తున్నారు. ఇప్పటికే పలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఔట్ పేషెంట్, అత్యవసర సేవలు నిలిచిపోవడంతో రోగులు అవస్థలు పడుతున్నారు. కాగా, ఆసుపత్రిని సందర్శించిన గవర్నర్ బోస్ సంబంధిత జూనియర్ వైద్యులతో మాట్లాడారు. దేశంలోని అన్ని నగరాల్లో వైద్యులు నిరసనలు తెలుపుతున్నారు. విధుల నుంచి బహిష్కరించిన బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇందులో భాగంగా ట్రైనీ డాక్టర్ హత్యకు నిరసనగా రేపు దేశవ్యాప్తంగా అన్ని ఆసుపత్రుల్లో వైద్య సేవలు నిలిపివేస్తున్నట్లు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రకటించింది. నేడు 17వ తేదీ శనివారం ఉదయం 6 గంటల నుంచి 18వ తేదీ ఆదివారం ఉదయం 6 గంటల వరకు 24 గంటల పాటు వైద్య సేవలు నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. అయితే, అత్యవసర వైద్య సేవలకు మినహాయింపు ఉంటుంది.

# పరాకాష్టకు రీల్స్ పిచ్చి....వ్యూస్ కోసం గలీజ్ యవ్వారం



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 16:ఏదైతే జరగకూడదు అనుకున్నామో అదే జరుగుతుంది. సోషల్ మీడియా పిచ్చిలో పడిపోయి.. యువత విపరీత పోకడలు పోతున్నారు. లైక్స్, వ్యూస్ కోసం దిక్కుమాలిన పనులు చేస్తున్నారు. ఇప్పటికే రీల్స్‌లో అశ్లీలత పెరిగిపోయింది. అంతేకాదు.. కొందరు రీల్స్ కోసం పిచ్చి పనులు చేస్తూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో రీల్ చేస్తూ%ౌ% ఒక మైనర్ బాలిక ఆరో అంతస్తు నుండి పడి తీవ్రంగా గాయపడింది. ఇప్పుడు మరో షాకింగ్ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. అందులో%ౌ% ఒక వ్యక్తి తన మెడ వరకు మట్టిలో కప్పబడి ఉండటం చూడవచ్చు. అతని తల్లిగా చెబుతున్న మహిళ ఆ వ్యక్తికి ఆహారం తినిపిస్తుండగా.. పక్కనే కూర్చున్న మరో మహిళను అతడి భార్యగా చెబుతున్నారు. ఈ వీడియో చూసిన నిపుణులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. రీల్స్, షార్ట్ వీడియోల ద్వారా ప్రసిద్ధి చెందాలనే కోరికతో, కొంతమంది ఇప్పుడు పరిమితులు దాటుతున్నారని వాపోతున్నారు. ఈ 23-సెకన్ల వీడియో క్లిప్ ట్విట్టర్లో షేర్ చేశారు. దీనికి ఇప్పటివరకు 5.5 లక్షల వ్యూస్ వచ్చాయి. అదే సమయంలో, చాలా మంది యూజర్స్ కామెంట్స్ పెడుతున్నారు. సోషల్ మీడియాను దుర్వినియోగం చేయడం, నెట్టింట అసభ్యకరమైన లేదా ప్రమాదకరమైన చర్యలను ప్రోత్సహించడం నైతికతకు విరుద్ధం అని, ఇది సమాజంలో తీవ్రమైన సమస్యగా మారుతోందని చాలామంది అంటున్నారు. ఈ సవాలును ఎదుర్కోవడానికి ప్రభుత్వం, సమాజం రెండూ కలిసి చర్యలు తీసుకోవాలని మరొక యూజర్ కామెంట్ పెట్టాడు.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/
శనివారం 17 ఆగస్టు 2024


చూసి ముర్వాలే

## 'దేవర' గ్లింప్స్ వచ్చేసింది.. అదిరిన 'భైర' పాత్ర..




ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 16: కొరటాల శివ దర్శకత్వంలో ఎన్టీఆర్, జాన్వీ జంటగా తెరకెక్కుతున్న దేవర సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి. దేవర సినిమా సెప్టెంబర్ 27న రిలీజ్ కాబోతుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి గ్లింప్స్, సాంగ్స్ రిలీజ్ అయ్యాయి. అయితే తాజాగా నేడు మరో గ్లింప్స్ రిలీజయింది. దేవర సినిమాలో బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీఖాన్ విలన్ గా నటిస్తున్నాడు. ఈ సినిమాలో భైర అనే పాత్రలో సైఫ్ అలీఖాన్ కనిపించబోతున్నాడని గతంలో ఆల్రెడీ ప్రకటించారు. తాజాగా నేడు సైఫ్ అలీ ఖాన్ పుట్టిన రోజు సందర్భంగా దేవర సినిమా నుంచి భైర పాత్ర గ్లింప్స్ రిలీజ్ చేశారు.

## చీరలో బాబ్లీ హీరోయిన్ పూనమ్.. క్యూట్ గా అందాల ఆరబోత

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 16: పూనమ్ బజ్వా సినిమాల్లోకి రాకముందు మోడల్‌గా కెరీర్ ప్రారంభించింది. ముంబైలో జన్మించిన ఆమె సౌత్ ఫిల్మ్ ఇండస్ట్రీలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకుంది.తొలి చిత్రం "మొదటి సినిమా," 2005లో విడుదలైంది.ఆ తర్వాత ఆమె పలు తమిళ, మలయాళ, కన్నడ చిత్రాలలో నటించింది. తాజాగా ఆమె చీరలో క్యూట్ గా అందాలు ఆరబోసింది.



## పంచెకట్టులో బ్రహ్మి.. ఇంట్రెస్టింగ్‌గా 'బ్రహ్మా ఆనందం' ఫస్ట్ లుక్

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 16: టాలీవుడ్ కామెడీ కింగ్ బ్రహ్మానందం, ఆయన తనయుడు రాజా గౌతమ్ కలిసి ఓ సినిమా చేయబోతున్న విషయం తెలిసిందే. 'బ్రహ్మా ఆనందం' పేరుతో తెరకెక్కనున్న ఈ సినిమా ద్వారా ఆర్‌వీఎస్ నిఖిల్ దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై రాహుల్ యాదవ్ నక్కా నిర్మించనున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటుడగా.. మూవీ నుంచి ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు మేకర్స్. ఇక ఈ ఫస్ట్ లుక్‌లో బ్రహ్మానందం పంచెకట్టులో సాంప్రదాయ లుక్‌లో అలరిస్తున్నాడు.ఈ సినిమాలో తండ్రీ కొడుకులిద్దరూ (బ్రహ్మానందం %-% రాజా గౌతమ్) ఆన్ స్క్రీన్‌లో తాతామనవళ్లుగా నటిస్తుండటం విశేషం. ఇక ఈ చిత్రాన్ని డిసెంబర్ 6న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు మేకర్స్. వెన్నెల కిషోర్, ప్రియా వడ్లమాని, ఐశ్వర్య హొలక్కల్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: మితేష్ పర్వతనేని, సంగీతం: శాండిల్య పిసపాటి, ఆర్ట్: క్రాంతి ప్రియం, రచన-దర్శకత్వం: ఆర్‌వీఎస్ నిఖిల్.



## శ్రీముఖి వరలక్ష్మీ వ్రతం స్పెషల్ లుక్.. బంగారు కళ్ల బుచ్చమ్మలాగా ...

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 16: శ్రీముఖి తన లేటెస్ట్ ఫోటోలను ఇన్?స్టాలో షేర్ చేసింది. ట్రెడీషనల్? లుక్?లో శ్రీముఖి చూడముచ్చటగా ఉంది.



## సెగలు పుట్టిస్తోన్న 'సైతాన్' బ్యూటీ.. చీరకట్టులో దేవియాని శర్మ కిల్లర్ లుక్స్

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 16: ప్రస్తుతం సోషల్ మీడియాలో అత్యధిక ఫాలోయింగ్ సొంతం చేసుకున్న బ్యూటీ దేవియాని శర్మ. స్టార్ హీరోయిన్ కాకపోయిన తనదైన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది ఈ ముద్దుగుమ్మ. విభిన్నమైన కథలు.. వైవిధ్యమైన పాత్రలను ఎంచుకుంటూ ప్రత్యేకమైన స్థానం సంపాదించుకుంది. అతి తక్కువ సమయంలోనే తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన ముద్దుగుమ్మ దేవియాని శర్మ.తాజాగా తన వయ్యారాలతో సెగలు పుట్టిస్తోంది.



## నేషనల్ ఫిలిం అవార్డుల్లో టాలీవుడ్‌కు నిరాశే.!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 16: 70వ జాతీయ చలనచిత్ర పురస్కారాల్లో ఈసారి తెలుగు సినిమాలకు నిరాశే ఎదురైన విషయం తెలిసిందే. గతేడాది పురస్కారాల్లో 'ఆర్ఆర్ఆర్' 'పుష్ప' చిత్రాలు సత్తా చాటితే ఈసారి మాత్రం తెలుగు కేటగిరిలో తప్ప ఒక్క అవార్డు గెలవకపోవడం నిరాశ కలిగించే విషయం అని చెప్పుకోవచ్చు.2023 అవార్డుల్లో 'ఆర్ఆర్ఆర్' ఆరు అవార్డులతో, పుష్ప చిత్రం రెండు పురస్కారాలతో జాతీయ స్థాయిలో సత్తా చాటాయి. పుష్ప సినిమాకు గాను ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్ అవార్డు గెలుచుకుని తెలుగు వెండితెర 68 ఏళ్ల కలను సాకరం చేశాడు. ఇవే కాకుండా కొండపొలం, ఉప్పెన సినిమాలు కూడా అవార్డులను అందుకున్నాయి.అయితే ఈసారి కూడా తెలుగు సినిమాలకు అవార్డులు వస్తాయని అందరు భావించారు. ముఖ్యంగా 2022లో విడుదలైన తెలంగాణ నేపథ్యంలో వచ్చిన బలగంతో పాటు విరాట పర్వం, మేజర్, సీతారామం, డీజే టిల్లు, చిత్రాలకు అవార్డులు వస్తాయని ప్రేక్షకులతో పాటు సినీ ప్రముఖులు భావించారు. అయితే వీరి ఆశలను ఆవిరి చేస్తూ తెలుగు నుంచి ఒక్క చిత్రం మాత్రమే నేషనల్ అవార్డు గెలుచుకుంది.




## సుడిగాలి సుధీర్ హీరోయిన్ లంగాఓణి కట్టింది.. దివ్యభారతిని చూసేందుకు రెండు కళ్లు సరిపోవేమో

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 16: బ్యాచిలర్ మూవీతో తెలుగు ప్రేక్షకుల్లో కూడా మంచి గుర్తింపు తెచ్చుకుంది దివ్యభారతి. ఈ భామ తాజాగా లంగాఓణిలో ఫోటోలు దిగి వాటిని ఇన్?సాటాలో షేర్ చేసింది.



PUBLISHED AND PRINTED BUY K.RAKESH. ON BEHALF OF RRR MEDIA ..Editor : **RR RATHNA**, Address.Patel Nagar Chowrastha, Amberpet, Hyderabad,Telangana - 500013.
RNI NO. T/TG/2024/ 1093 ..Mobile No : 7013794396, 9949152838 ,Website : www.eyyaltynews.comEMAIL ..ramannews9@gmail.com.